ఇండియా కూటమి బలపరిచిన
ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్ధులను గెలిపించండి : సిపిఐ

విశాలాంధ్ర-బొబ్బిలి: ఈనెల 13 న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇండి యా కూటమి బలపరిచిన అభ్యర్థులను చట్టసభలకు పంపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలను కోరారు. శనివారం బొబ్బిలి మండల పరిధిలో ఉన్నటువంటి చెల్లువలస.కొయ్యి కొండవలస.. కొత్త మూల వలస. చినసిమిడిగుడ్డువలస. పెద సిమిడి గుడ్డి వలస. ఈశ్వర బాయివలస తదితర గిరిజన గ్రామాలలో సిపిఐ పార్టీ కార్యకర్తలను మరియు ఉపాధి కూలీలకు ఇండియా కూటమి మేనిఫెస్టో ను వివరించారు. ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బొబ్బిలి శ్రీనుని . బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మరిపి విద్యాసాగర్,, (వినయ్)కి హస్తం గుర్తుకు మీ అమూల్యమైన ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సిపిఐ మండల కార్యదర్శి తాడంగి ఎండుదొర. పలువురు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ సారధి జగనన్న : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రి జగనన్న కావాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శనివారం పురపాలక సంఘం పరిధిలో గల 1, 2వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను శతశాతం అమలు చేసి నవరత్నాల రూపంలో సంక్షేమాన్ని ప్రజలకు అందించి ఎన్నికలకు వెళ్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాను గుర్తుపై వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యూత్ అధ్యక్షులు శంబంగి శ్రీకాంత్ మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు, జేసిఎస్ కన్వీనర్లు తమ్మి రెడ్డి దామోదర్ రేజేటి విశ్వేశ్వరరావు న్యాయవాదులు రూంకానా ప్రసాద్, దాసర అప్పలరాజు పాల్గొన్నారు.

శత శాతం ఓటింగ్ లక్ష్యం

- అన్ని వసతులు కల్పిస్తున్నాం
- ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లాలో శత శాతం ఓటింగ్ సాధించాలన్నదే ఎన్నికల కమిషన్ లక్ష్యమని ట్రైనీ సహాయ కలెక్టర్ బి.సహదిత్ వెంకట్ త్రివినాగ్ చెప్పారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని వసతులు కల్పిస్తున్నామని ప్రతి ఓటరు తమ ఓటు నిర్భయంగా వినియోగించు కోవాలని కోరారు. ఓటర్లకు మరింత వెసులుబాటు కల్పించడంలో భాగంగా యీ ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని గంటపాటు పెంచడం జరిగిందని చెప్పారు. ఓటర్ల చైతన్య కార్యక్రమం స్వీప్ లో భాగంగా నగరంలోని రాజీవ్ స్టేడియం నుంచి మహాత్మా గాంధీ విగ్రహం వరకు శనివారం నిర్వహించిన రెండు కిలోమీటర్ల పరుగును ఆయన ప్రారంభించి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రాజీవ్ స్టేడియం వద్ద ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో 85 ఏళ్ల వయస్సు నిండిన వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే తమ ఓటు హక్కు వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, మే 7 నుంచి 10వ తేదీ వరకు హెూం ఓటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల్లో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారు ఓటు వేయడంపై దృష్టి సారించామన్నారు. జిల్లాలో ప్రతి ఓటరు తమ ఓటరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకొనే విధంగా యంత్రాంగం చర్యలు చేపడుతోందని చెప్పారు. ఈ సందర్భంగా పరుగులో పాల్గొన్న వారితో ట్రైనీ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పరుగును ప్రారంభించి తను కుడా పాల్గొన్నారు. జిల్లా స్వీప్ నోడల్ అధికారి, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, డి.ఎస్..డి.ఓ. వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు : ఆర్ఓబి శాంతి

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి అసెంబ్లీ, విజయనగరం పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల పోలింగ్లో భాగంగా ఈనెల 5, 6, 7 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించ నున్నట్టు చీపురుపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి శాంతి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు వివిధ విభాగాల వారీగా తేదీలను ప్రకటించి ఒక్కొక్క విభాగం వారికి ఒక్కొక్క రోజున పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించామన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో గల ఉద్యో గులకు ఎన్నికల సిబ్బందికి గరివిడి లో గల ఎస్ టి ఎస్ అటానమస్ డిగ్రీ కళాశాల నందు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

రాజాం : రాజాం నియోజక వర్గంలో ఈ నెల 5 వ తేదీ ఆదివారం నుంచి 7 వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ల ఓటింగ్ జరుగునని రిటర్నింగ్ అధి,కారి ఎల్ జోసఫ్ తెలిపారు. రాజాం టౌన్ లోని ప్రభుత్వ హైస్కూల్లో 5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసినట్టు తెలిపారు. రాజాం రేగిడి, వంగర, రాజాం మండలాల్లోని అత్యవసర సర్వీస్ ల వారికి ఈ పోలింగ్ ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ వుంటుందని తెలిపారు. నియోజవర్గం లో 1619 మంది పోస్టల్ బ్యాలెట్కు దరఖాస్తు చేసుకొన్నారని చెప్పారు. మాక్ పోలింగ్ రాజాం నియోజకవర్గం లో 284 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఆర్వో తెలిపారు. ముందుగా మాక్ పోలింగ్ శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణంరాజు, ఎన్నికల డి.టి.ప్రకాష్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని చూసి ఓటెయ్యండి?

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా
దీరఫౌండషన్ అధినేత బొత్స సందీప్

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటేయ్యాలని దీరా ఫౌండేషన్ అధినేత డాక్టర్ బొత్స సందీప్ పులుపునిచ్చారు. శనివారం భగీరధిపురం, గోపన్నవలస, జి.మర్రివలస, సోమలింగాపురం ఉపాధి పనులు చేస్తున్న వేతన దారుల వద్దకు వెళ్లి, బొత్స సందీప్ మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స సత్యన్నారాణకు మద్దతు ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సందీప్ మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గంనకు బొత్స సత్యన్నారాయణ ఎంతోకృషి చేశారన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి చేసిన అభివృద్ధి ఎంతో చేయటం జరిగిందన్నారు. పేదలు అభివృద్దే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో లంచాలుకు తావులేకుండా పేదలుకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.ఐదు సంవత్సరాలులో రాష్ట్రం యావత్తు అభివృద్ధి జరిగింది అన్నారు. వైసీపీ ప్రభుత్వం వలన మేలు జరిగింది అంటే వైసీపీ అభ్యర్థులును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు టి వేణుగోపాల రావు, కె వెంకటరావు, ఎన్ వెంకట రమణరాజు, బి.నరేష్, ఎస్ కృష్ణమూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలి

ఎఆర్పేట టీడీపీ నేతలు అప్పలరాజు, ముకుందశ్రీను

విశాలాంధ్ర-జామి: ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వారికి తగిన కనీస సౌకర్యాలను కల్పించాలని అన్నంరాజుపేట తెలుగుదేశం పార్టీ నేతలు ఎన్నింటి అప్పలరాజు, ముకుంద శ్రీనులు డిమాండ్ చేసారు. శనివారం గ్రామంలోని చెరువులలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి , రానున్న ఎన్నికలలో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కూలీలను కోరారు. ఈసందర్బంగా కూలీలు తమ కష్టాలను తెలిపారు. మండుటెండలో కనీసం నీడనిచ్చే టెంట్లు కూడా లేవని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రథమచికిత్స కిట్లు లేకుండా చేసారని కూలీలు తెలిపారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పనులు చేసేందుకు కిట్లు కూడా ఇచ్చారని గుర్తు చేసారు. ఈవిషయమై టీడీపీ నేతలు మాట్లాడుతూ కూలీల కష్టాలకు తగిన వేతనాలు కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కూలీలకు శీతల పానీయాలను అందజేసారు.

తూకంలో తేడా వస్తే చర్యలు

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలో శనివారం రేషన్ డిపో మరియు ఎండియు వాహనా లను లీగల్ మెట్రాలజీ శాఖ, అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెదతాడివాడ ఎండియు ఆపరేటర్ కార్డు దారులకు ఇచ్చిన 15 కేజీల బియ్యం ను అందరి సమక్షంలో తిరిగి తూకం వేయగా 14 కేజీలు మాత్రమే వచ్చినవని గుర్తించి లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ యం. దామోదర నాయుడు కేసు నమోదు చేశారు. ఆ తరువాయి గుణుపూర్ పేట, చొల్లంగిపేట, పినతాడివాడ, డెంకాడ, బేతనాపల్లి, గుండాలపేట, బెళ్ళాం గ్రామాల్లో కూడా విస్తృతంగా తనిఖీలు చేపట్టి కిరాణా వ్యాపారస్తులపై మరో 3 కేసులు నమోదు చేశారు. అదే విధంగా జిల్లాలో రేషన్ డీలర్లు, ఎండి యు వాహన ఆపరేటర్స్ మరియు ఏ ఇతర వ్యాపారస్థులైనా తూకంలో తేడాలు చేయరాదని మరియు ప్యాకేజీ వస్తువులు ముద్రించిన ధర కంటే అధికంగా వసూలు చేయరాదని హెచ్చరించారు. వినియోగదారులు ఎవరైనా మోసాలు గుర్తించిన యెడల తమ శాఖకు తెలియజేయ వలసినదిగా కోరారు. ఈ తనిఖీల్లో టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ, నవీన్ పాల్గొన్నారు.

కూటమిని వీడి వైసీపీలోకి కొనసాగుతున్న వలసలు

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం ముత్తయ్య వలస గ్రామానికి చెందిన బలగ ఆదిత్యకుమార్ అను చరవర్గంతో సుమారు 50 కుటుంబాలు సర్పంచ్ పిల్లా వసుంధర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేసి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సమక్షంలో టీడీపీ,జెనసేన,పార్టీ ను వీడి వైఎస్ఆర్సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే శంబంగి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వ్యక్తులు మాట్లాడుతూ కూటమి అభ్యర్థులతో ప్రజలకు ఏమి మేలు జరగదని మేలు జరగాలంటే ఒక్క సీఎం జగన్మోహన్ రెడ్డి కి సాధ్యమని, వైసీపీ సంక్షేమ పాలన చూసి ఆకర్షితులమై పార్టీలో చేరామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యువకులంతా వైసీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమం లో ఎమ్మెల్యే శంబంగి సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యూత్ అధ్యక్షులు శంబంగి శ్రీకాంత్, మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని ఆదరించండి

ఎమ్మెల్యే కుమారుడు సాయి గురునాయుడు

విశాలాంధ్ర-గజపతినగరం: వచ్చే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి బొత్స అప్పల నరసయ్యని ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆదరించవలసిందిగా ఆయన కుమారుడు బొత్స సాయి గురునాయుడు శనివారం గజపతినగరంలోని పలు వీధులైన మేదర వీధి కుమ్మర వీధి జయంతి కాలనీలలో ఎన్నికల ప్రచారం ఇంటింటికి వెళ్లి నిర్వహించారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే వైసిపిని ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కర్రి రాము నాయుడు కర్రి నానాజీ మండల సురేష్ కరణం ఆదినారాయణ మరియు గ్రామ నాయకులు బోడ సింగి వాసు కరణం ఘన బాబు పెద పెంకి గోపి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల వద్ద ప్రచారంలో టీడీపీ నాయకులు



విశాలాంధ్ర-వంగర : టీడీపీ నాయకులు ఉపాధిహామీ పనులుచేస్తున్న కార్మికుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్నది టీడీపీ ప్రభుత్వమని, రాజాం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ కు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకుడు బొత్స వాసుదేవరావు నాయుడు మండలంలో కే.కొత్తవలస తదితర గ్రామాల్లో ఉపాధిహామీ పనులు చేస్తున్న కార్మికులను కోరారు. కార్యక్రమంలో ఆయనతో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గెలిపిస్తే విశాఖ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తా..

ఉమ్మడి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్
ఈ ఐదేళ్ల వైసీపీ ఎమ్మెల్యే ఎక్కడ దాక్కున్నారు : ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తనను గెలిపిస్తే విశాఖ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి చేస్తానని టీడీపీ, బీజేపీ, జనసేన విశాఖ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ హామీ ఇచ్చారు. ఎస్.కోట మండలం, బొడ్డవర గ్రామంలో గల సాయి భవానీ కళ్యాణ మండపంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో విశాఖ పార్లమెంట్ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి మతుకుమల్లి శ్రీభరత్, శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖ పార్లమెంట్ పరిధిలో ఉన్న శృంగవరపుకోట నియోజకవర్గాన్ని ఇటు పారిశ్రామికంగా, అటు అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ ఐదేళ్ళ అధికారంలో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేలు నియోజకవర్గ అభివృద్ధిపై ఎటువంటి దృష్టి సారించలేదని విమర్శించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ లోకేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన సుధారాణి, ఆమె వర్గం మీద ప్రస్తుత ఎమ్మెల్యే లేని పోనీ ఆరోపణలు చేసే ముందు ఒక ఎమ్మెల్యేగా మీ గిరిజన గ్రామాలకి ఏమి చేసాడో చెప్పాలన్నారు. ఈ ఐదేళ్ళు వైసీపీ ఎమ్మెల్యే ఎక్కడ దాక్కున్నారని విమర్శించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణి మాట్లాడుతూ ఇక్కడకు వచ్చిన అమెరికా ఎమ్మెల్యే మా కుటుంబంపై ఆరోపణలు చేసే అర్హత లేదని స్పష్టం చేశారు. మేం స్వర్గీయ ఐవీఎన్ రాజు వారసులుగా సేవ చేసేందుకు ఆస్తులు అమ్ముకుని రాజకీయాలు చేసేమే తప్పా మీలాగా భూకబ్జాలకు పాల్పడలేదని, ఈ విషయం ఇక్కడ ఉన్న వారందరికీ తెలుసని గుర్తు చేశారు. ఇక్కడి గిరిజన గ్రామాలు ఇప్పటి వరకు ఎమ్మెల్యే పదవిలో ఉన్న వ్యక్తికి కనబడలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు వచ్చి మమ్మల్ని ప్రశ్నిస్తున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తుపై వేసి విశాఖ ఎంపీగా శ్రీభరత్, ఎస్.కోట ఎమ్మెల్యేగా కోళ్ల లలితకుమారిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎస్.కోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పేదలందరికీ నివాసయోగ్యమైన ప్రదేశాల్లోనే ఇళ్లస్థలాలు

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీ పేదలందరికీ నివాసయోగ్యమైన ప్రదేశంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు వెల్లడించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి 8,9 వార్డుల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలో పేదలకు కొండపై ఇళ్ల పట్టాలు ఇచ్చామని వారికి వైసిపి అధికారం చేపట్టిన వెంటనే పూడమ్మ వనం వద్ద స్థలం కొనుగోలు చేసి ఇళ్ల పట్టాలు అందిస్తామని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు సంక్షేమ పథకాలందించి సోమరిపోతులను చేశారని చంద్రబాబు విమర్శించారని గుర్తు చేశారు. అయితే ఎన్ డిఎ కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో అమలు చేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని చెప్పారు. చంద్రబాబు హయాంలో పేదలకు ఒక మంచి పనికూడా చేయలేదని చెప్పారు. ప్రతిఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన వైసిపిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, ఎఎంసి చైర్మన్ చిక్కాల అరుణ కుమారి, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కౌన్సిలర్లు బూర సుజాత, మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, చిక్కాల సంతోష్ కుమార్, చిక్కాల సుమతి, పట్టణ నాయకులు బయిరెడ్డి లీలావతి, బయిరెడ్డి నాగేశ్వరరావు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, జిల్లా కార్యదర్శి గంటా సతీష్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు కారుకొండ హరీష్, పైల మురళి తదితరులు పాల్గొన్నారు.

దాసన్నపేటలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : దాసన్నపేటలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బొబ్బిలి శ్రీను ఎన్నికల ప్రచారాన్ని సివిల్ సప్లై హమాలీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి కామేశ్వరరావు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పి.కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇందులో భాగంగా విజయనగరం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బొబ్బిలి శీను తో పాటు జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో పోటీచేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్న తీరు ప్రస్తుతం ప్రజలంతా చూస్తున్నారన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి బొబ్బిలి శ్రీను మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హెూదా తప్పనిసరి అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటి సంతకం ప్రత్యేక హెూదా పైన అన్నారు. దివంగత రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలోని అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి చేశారంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ హయాంలో మాత్రమే జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక సాగునీటి ప్రాజెక్టులను తీసుకు వచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కావున రానున్న ఎన్నికల్లో జిల్లాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరినీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్, తాతారావు, రామకృష్ణ, నవీన్ ,చంద్ర రావు, నరసింహులు, వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

వీలుపర్తి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే వీలుపర్తి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వీలుపర్తి గ్రామంలో శనివారం మధ్యాహ్నం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటి కోలాయిలతో పాటు గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు.అలాగే రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలంటే మరల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు అందరూ కృషి చేయాలన్నారు.అలాగే విశాఖ ఎంపీగా జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ లక్ష్మి వీలుపర్తి గ్రామానికి సుపరిచితురాలు గ్రామంలో ఇప్పటివరకు ఏ విధమైన అభివృద్ధి చెందిందన్న ఆమె ఆశీస్సులు ఈ గ్రామానికి ఈ గ్రామ నాయకులపై ఉందని రారున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకోవాలంటే విశాఖ ఎంపీగా ఝాన్సీ లక్ష్మిని, ఎమ్మెల్యేగా నన్ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అలాగే అంతకుముందు ఎమ్మెల్యే కడబండి శ్రీనివాసరావు సతీమణి మధు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శోభా స్వాతిరాణిలు వీలుపర్తి గ్రామానికి చేరుకొని మండల పార్టీ అధ్యక్షులు మమ్ములూరి జగ్గుబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి, పిఎసిఎస్ అధ్యక్షులు వి.రామ్మూర్తి నాయుడు, స్థానిక నాయకులు గోకాడ సత్యం నాయుడు, రావాడ వెంకటరావు,పచ్చి కూర అప్పలనాయుడు, నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నగరాభివృద్ధి కోలగట్లతోనే సాధ్యం

డిప్యూటీ మేయర్ శ్రావణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరాభివృద్ధి కోలగట్ల వీరభద్రస్వామి సాధ్యమైందని, అన్ని రంగాలు అభివృద్ధి చెందాలంటే మరోసారి ఆయనను గెలిపించాల్సిన అవసరం ఉందని వైసిపి రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. ఈరోజు 12వ డివిజన్ బుంగ వీధి, బూడు వీధి తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తన తండ్రి కోలగట్ల వీరభద్ర స్వామి నగరంలో చేసిన అభివృద్ధి, రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఏ ప్రాంతానికి వెళ్లిన కోలగట్ల వీరభద్ర స్వామికి ప్రజా మద్దతు అనుహ్యంగా లభిస్తుందన్నారు. మరోసారి ఆయనను శాసన సభ్యులుగా గెలిపించినట్లయితే నగరం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజలు అమాయకులు కారని ప్రస్తుతం సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా ఎవరు ఎటువంటి సేవ, అభివృద్ధి చేస్తున్నారో తెలుసుకుంటున్నారని కావున గతం వలె కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోరని అన్నారు. స్థానిక కార్పొరేటర్ రేగాన రూపా దేవి మాట్లాడుతూ అభిమాన నాయకుడిగా కోలగట్ల వీరభద్ర స్వామి అందరి నోట కీర్తింపబడుతున్నారన్నారు. నగరాభివృద్ధితోపాటు డివిజన్ల అభివృద్ధి కూడా ఆయన నేతృత్వంలో కొనసాగిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా అనునిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి కోలగట్లని అన్నారు. కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ డొంకాడ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు



విశాలాంధ్ర-రాజాం: మండల న్యాయ సేవాసంఘం, రాజాం అధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీ విద్యానికేతన్ పాఠశాల లో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్/అవగాహన సదస్సు/స్పెషల్ ప్రోగ్రాం రాజాం మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి సి. హెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో అధ్యక్షులు వారు నల్సా బాలల సంరక్షణకు స్నేహపూర్వక న్యాయసేవలు స్కీమ్, 2015 అనే అంశంపై సవివరంగా తెలియజేశారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, స్నేహపూర్వక స్వభావం, సోదర భావం, దేశభక్తి తదితర అంశాలపై వివరించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు అంతా పాటించాలన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్లపై బాలలు అవగాహన కలిగిఉండి ఏదైనా సమస్య వచ్చినపుడు సమయస్ఫూర్తితో, ధైర్యంగా వ్యవహరించి సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందించి న్యాయాన్ని పొందాలని తెలియజేసారు. ముఖ్యంగా బాలికలు నేటి సమాజంలో అప్రమత్తతో మెలగాలని అన్నారు. విదార్థి దశ జీవితంలో కీలకమైనదని, విద్యార్థులు మంచి, చెడులపై అవగాహన కలిగిఉండాలని, తోటివారితో స్నేహపూర్వకంగా మెలగాలని కోరారు. బాలల హక్కులను కాపాడేందుకు అనేకరకాల చట్టాలు చేశారని, వాటిపై అవగాహన ఎంతైనా అవసరం అన్నారు. ఈ సదస్సులో రాజాం జూనియర్ సివిల్ జడ్జి పి.యెస్.వి.బి.కృష్ణ సాయి తేజ మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. దేశ భక్తిని పెంపొందించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశసేవకై పాటుపడాలని కోరారు. అంతేకాకుండా ప్రతిమనిషి సౌకర్యవంతమైన జీవితం గడపాలంటే వివిధ విద్యాచట్టాలపై అవగాహన అవసరమని అన్నారు. ఈ సదస్సులోన్యాయవాదులు- ఆర్. విజయకుమార్, ఎం.శ్రీనివాస రావుటీ విద్యానికేతన్ పాఠశాల కరెస్పాండెంట్- గట్టి. పాపారావు, రాజాం టౌన్ పోలీసు సిబ్బంది, స్కూల్ సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పాలి

టీడీపీ అభ్యర్థి సంధ్యారాణి వెల్లడి



విశాలాంధ్ర -మెంటాడ: ప్రజలకు సుభిక్ష పాలన అందిం చలేని సైకో ముఖ్యమంత్రి నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పా లని రాష్ట్ర పురోగతికి కృషి చేసిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని సాలూరు టీడీపీ అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. శనివారం మండలంలోని కూనేరు, ఉద్దంగి, బుచ్చిరాజుపేట, పోరాం,పెదమేడపల్లి గ్రామాల్లో సంధ్యారాణి తోపాటు టీడీపీ, జనసేన, బిజెపి శ్రేణులు ప్రచారం చేపట్టారు. సంధ్యారాణి ఆయా గ్రామాల ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం, గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించే ప్రయత్నం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. మొన్నటివరకుఅధికారంలో వున్నటువంటి రాజన్న దొర ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, అరకు పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు గెద్ద అన్నవరం, అధికారపార్టీ ప్రతినిధి గొర్లె ముసలినాయుడు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు సబ్బవరం రాజశేఖర్, పార్టీనేతలు మండల సురేష్, పాండ్రంకి శ్రీనువాసునాయుడు, టీడీపీ నాయకులు రాయిపిల్లి రవిశంకర్, రెడ్డి రాజగోపాల్,పి శ్రీను, బిజెపి నేతలు తాడ్డి సూర్యనారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the Judgement dated 25th September, 2018 of Honourable Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & anr.) Name and address of the Candidate:

KONDRU MURALI MOHAN
RAJAM
VIZIANAGARAM Dist.

Name of the Political Party: **TELUGU DESAM PARTY**
Name of the Election: **ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY-2024 (GENERAL)**
Name of the Constituency:

I, **KONDRU MURALI MOHAN** a Cadidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents

(A) Pending Criminal Cases

Sl No	Name of the PS	Cr. No. & Section of Law	Date of FIR	Present Stage of Case
1	Amadalavalasa P.S.	CR No. 161/2022-341, 188 R/w 34 IPS	21-08-2022	Pending Investigation

Sd/- **KONDRU MURALI MOHAN**
TDP MLA CONTESTING CANDIDATE, RAJAM
ANDRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY-2024

టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో ఆర్థిక భరోసా

కూటమి అభ్యర్థి కె.శ్రీనివాస్

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండల కేంద్రంలో గల ఇంగిలాపల్లి, కే కృష్ణాపురం, మర దాం, ఎస్. బూర్జివలస తదితర గ్రామాల్లో శనివారం కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ జాతీయ గ్రామీణ హామీ ఉపాధి కూలీలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించే సూపర్ సిక్స్ పథకాలతో ఆర్థిక భరోసా అని, నిత్యవసర వస్తువులపై ధరలు విపరీతంగా పెంచి తీవ్రమైన పెను భారం మోపిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, బోడసింగి సత్తిబాబు, పెద్దింటి మోహన్,గోపాల రాజు,గాడి కృష్ణ, నిష్టల మూర్తి,జనసేన, బిజెపి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన నుండి వైసీపీలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ :నగరంలోని 10వ డివిజన్ తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలు కుటుంబాల వారు వైసిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు. శనివారం 10వ డివిజన్ ఇన్చార్జి గొట్టిముక్కల శివరామచంద్ర వర్మ, నాయన మహేష్ ఆధ్వర్యంలో పలువురు కోలగట్ల నివాసానికి చేరుకుని ఆయన సమక్షంలో వైసీపీలో చేరారు. వారందరికీ కోలగట్ల వీరభద్ర స్వామి పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన పలువురుని వైసీపీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారు. నేటి నుండి వైసీపీ కుటుంబ సభ్యులుగా వారంతా ఉంటారని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ స్వచ్ఛందంగా పలువురు పార్టీలోకి రావడం ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అవినీతి, లంచగొండితనం లేకుండా పాలన సాగిందన్నారు. ప్రజావసరాలను తెలుసుకొని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందుతున్నాయా లేదా అని అనునిత్యం పర్యవేక్షిస్తూ తామంత క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందించామన్నారు. కానీ దురదృష్టవశాత్తు ప్రతిపక్ష నాయకులు లేనిపోని అవాకులు చవాకులు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఐదేళ్లగా తాము చేస్తున్న ప్రజాసేవ, పని విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మితే తమకు ఓటు వేయవద్దని ధైర్యంగా చెబుతున్నామన్నారు. వాస్తవాలన్నీ ప్రజలకు తెలుసునని, ఓటర్లు అమాయకులు కాదన్నారు. ప్రజలతో సత్సంబంధాలను, అనుబంధాలను పెనవేసుకుంటూ, గౌరవప్రదంగా ఉంటున్నామని అన్నారు. రానున్న ఎన్నికలలో పార్లమెంట్ సభ్యులుగా బెల్లన చంద్రశేఖర్ కు, శాసనసభ్యులుగా తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన రమణ మాట్లాడుతూ తమకు వైసిపిలో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో కోలగట్లను గెలిపిస్తామని మాట ఇచ్చారు.

62 మంది వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు

పార్టీ ఆదేశాలు మేరకే రాజీనామాలు

విశాలాంధ్ర - వేపాడ: మండలంలోని 4 సచివాల యాల పరిధిలో 62మంది వాలంటీర్లు మూకుమ్మడిగా తమ వాలంటీర్ల పదవులకు శనివారం రాజీనామా చేసి పంచాయతీ కార్యదర్శిల ద్వారా ఎంపీడీఓకి అందజేసినట్లు తెలిస్తోంది.ఈ మేరకు నీలకంఠరాజుపురం సచివాలయం పరిధిలోని నీలకంఠరాజుపురం గ్రామానికి చెందిన 15 మంది వాలంటీర్లు చిన గుడిపాల గ్రామానికి చెందిన 7గురు వాలంటీర్లు, అలాగే వీలుపర్తి సచివాలయం పరిధిలోని 15 మంది వాలంటీర్లు, పాటూరు సచివాలయం పరిధిలోని ఓబులయపాలెం గ్రామానికి చెందిన 5 గురు వాలంటీర్లు, సింగరాయి సచివాలయం పరిధిలోని సింగరాయ గ్రామానికి చెందిన ఎనిమిది మంది వాలంటీర్లు, అరిగి పాలెం గ్రామానికి చెందిన 6గురు వాలంటీర్లు, జగ్గయ్యపేట గ్రామానికి చెందిన 6గురు వాలంటీర్లు ముకుమ్మడిగా వారి రాజీనామాల పత్రాలు ఆయా సచివాలయ పంచాయతీ కార్యదర్శి ద్వారా ఎంపీడీఓకి నివేదించినట్లు తెలిసింది. కాగా శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన శృంగవరపుకోటలో జిల్లా పార్టీ పెద్దల సమక్షంలో ఏర్పాటుచేసిన బూత్ కమిటీ సమావేశంలో ప్రతి గ్రామంలో గల వాలంటీర్లను తమ వాలంటీర్ల పదవులకు రాజీనామా చేయించి సార్వత్రిక ఎన్నికలలో ప్రచారంలో పాల్గొనేటట్లు చేయించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు నకు అందరూ కృషి చేసే విధంగా పని చేయించాలని, తదుపరి పార్టీ గెలిచిన వెంటనే అదే వాలంటీర్లను నియమించడం జరుగుతుందని స్థానిక నాయకుల ఒత్తిడి మేరకు వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు తెలిసింది.

జన సైనికులు నా వెంటే...!

మా సత్తా ఏంటో చూపిస్తాం కొండ్రుకు

జనసేన పార్టీ రెబల్ అభ్యర్థి ఎన్ని రాజు

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండల కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రెబల్ అభ్యర్థి ఎన్ని రాజు మాట్లాడుతూ కూటమి అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ జనసేన పార్టీకి కానీ జనసేన పార్టీ నాయకులకు కనీస గౌరవం ఇవ్వట్లేదని పార్టీ జెండాను నాయకులను గౌరవించకుండా అవమానానికి గురిచే స్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో నేను జనసేన పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీలో గెలిచితీరుతానని, టిడిపి కంటే జనసేన పార్టీ బలంగా ఉందని అన్నారు. రాజాం నియోజకవర్గంలో సమస్యలపై నిత్యం నేను పోరాటం చేస్తూనే ఉన్నానని రాజాం నియోజకవర్గం సమస్యలపై నేను (ఎన్నిరాజు) తప్ప మరి ఎ పార్టీ నాయకులు పోరాటం చేయలేదని, జనసేన పార్టీ యువత అంతా నాకు అండదండలుగా ఉన్నారని, గతంలో కూడా రాజాం నియోజకవర్గంలో ఇండిపెండెంట్ పోటీ చేసి గెలిచిన వ్యక్తులు ఉన్నారని, అలాగే ఈసారి నన్ను కూడా రాజాం నియోజకవర్గం ప్రజలు ఇండిపెండెంట్ అభ్యర్థిగా "కుండ" గుర్తు పై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని కోరారు. ఆయన తన మేనిఫెస్టో చెబుతూ నేను గెలిస్తే 1,రాజాంలో సాఫ్ వేర్ కంపెనీ ఏర్పాటు, 2,రాజాం ప్రభుత్వ ఆసుపత్రిను 200 పడకల హాస్పిటల్ గా గ్రేట్,3, ప్రభుత్వ మోడల్ పాఠశాల, 4,రాజాం టౌన్ లోని పాలకొండ రోడ్డు చీపురుపల్లి రోడ్డులో తో పాటు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో రహదారి అభివృద్ధి,5,యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల సమాచారం తెలియజేసేందుకు హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు,6,మడ్డువలస,తోటపల్లి ప్రాజెక్టుల చివర భూముల వరకు సాగునీరు,7, సంతకవిటి మండలంలో పెండింగ్ లో ఉన్న వంతున నిర్మాణం పూర్తి చేస్తానన్నారు.

అనుమాన స్పద స్థితిలో మహిళ మృతదేహం

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం యుద్ధ స్తంభం బైరిసాగరం చెరువు గట్టు పాత బొబ్బిలి గ్రామం దారిలో లభ్యమైంది. పొలాలు వైపు గట్టు దిగువన సుమారు 50 సంవత్సరాల గల మహిళ మృతదేహం పూర్తిగా కుళ్ళిపో యి ఉండడంతో స్థానికులు సమాచారం మేరకు ఎ స్ఐ చదులవాడ సత్యనా రాయణ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేశారు. వైద్యులు పోస్టు మార్టం నిర్వహించారు. మృతురాలు వివరాలు తెలియకపోవడంతో పోలీ సులు మున్సిపల్ సిబ్బంది చే మృతదేహం ఖననం చేశారు. దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులుతెలిపారు.

నగరాభివృద్ధికి కృషి చేసిన కోలగట్లకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 39 వ డివిజన్ అలకానంద కాలనీ నుండి ప్రారంభమైన ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ స్పీకర్, నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కోలగట్లకు మద్దతుగా నిలిచారు. 4 సంవత్సరాల 10 నెలల కాలంలో ముఖ్యమంత్రి అందించిన సంక్షేమ పథకాలు, నగరంలో తాను చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్ల ను అభ్యర్థించారు. నగరాభివృద్ధికి కృషి చేసిన కోలగట్లకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. మరలా శాసనసభ్యుడిగా కోలగట్లను గెలిపించుకుంటామని పలువురు మాటను ఇచ్చారు. ఈ సందర్భంగా జోనల్ ఇంచార్జ్ డాక్టర్ వి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ మాటతప్పని మడమతిప్పని నేతగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందించారన్నారు. సాధ్యం కాని వాగ్దానాలను చేస్తూ ప్రజలను మభ్యపెట్టే పాలన చంద్రబాబు చేపట్టాడని అన్నారు. ఇద్దరి నేతలు వ్యత్యాసాన్ని ప్రజలు గమనించి వైసిపి కి మద్దతు ఇవ్వాలని కోరారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అభూత కల్పనగా ఉందని అన్నారు. కూటమి నేతృత్వంలో ఎన్నికలలో పోటీ చేస్తున్న సందర్భంలో మేనిఫెస్టోలో మాత్రం బిజెపి నేతల ఫోటోలు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మరల ప్రజలను మోసగించడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ప్రజలు పై విషయాలను గమనించి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. నగరంలో కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో అభివృద్ధి శరవేగంగా సాగిందన్నారు. ఎటు చూసినా కార్పొరేట్ హంగులు దర్శనమిస్తున్నాయన్నారు. ఇటువంటి నేతలను ఎన్నుకున్నట్లయితే భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్ వింత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ డివిజన్లో ఎన్నడూ లేనంత అభివృద్ధి కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో జరిగిందన్నారు. ప్రజావసరాలను తీరుస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ఆదర్శవంతంగా నిలిచారన్నారు. ఈనెల 13వ తేదీన జరగనున్న ఎన్నికలలో పార్లమెంట్ సభ్యులుగా బెల్లాన చంద్రశేఖర్ ను, శాసన సభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, బీసీ సంఘం నాయకులు మజ్జి అపారావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో పేదలకు అన్యాయం : లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వైఎస్సార్సీపీ పాలనలో నెల్లిమర్ల నగర పంచాయతీకి చెందిన పేదలకు తీరని అన్యాయం జరిగిందని ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం నాగ మాధవి అన్నారు. పట్టణంలో 1400 కుటుంబాలకు పట్టాలిచ్చి, ఇళ్ల స్థలాలు కేటాయిం చలేదని ధ్వజమెత్తారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని 4, 5, 11 వార్డుల్లో టీడీపీ విశాఖపట్నం నార్త్ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, మండల శాఖ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని తదితరులతో కలిసి మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాధవి మాట్లాడుతూ ఇళ్ళు లేని పేదలందరికి స్థలాలు కేటాయించామని ఊదరగొడుతున్న వైసీపీ ప్రభుత్వం పట్టణవాసులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. 1400 కుటుంబాలకు కేవలం పట్టాలిచ్చి, స్థలాలు ఎందుకు కేటాయించలేదన్నారు. స్థలాల కేటాయింపునకు ఐదేళ్లు సరిపోలేదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సదరు కుటుంబాలకు ఇళ్లస్థలాలు కేటాయిస్తామని మాధవి హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గ యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామా ల్లో సైతం పరిశ్రమలు స్థాపించి, నిరుద్యోగులకు భరోసా అందిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓటువేసి తనను, సైకిల్ గుర్తుపై ఓటువేసి ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, కళ్యాణపు సత్యనారాయణ, కూటమి నాయకులు లెంక అప్పలనాయుడు, గురాన అసిరినాయుడు, నల్లం శ్రీనివాసరావు, పోతల రాజప్పన్న, రవ్వా నాని, బంగారు శంకర్రావు, పొంద్రంకి సత్యనారాయణ, ముడిమంచి లక్ష్మణరావు, భాను ప్రకాష్, మజ్జి రాంబాబు, బైరెడ్డి కళ్యాణ్, చందక శంకర్రావు, పంచాది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలిపించి తీరుతాం

మాజీ కౌన్సిలర్లు వెల్లడి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ఈనెల 13వ తేదీన జరుగునున్న సార్వత్రిక ఎన్నికలలో శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలిపించి తీరుతామని మాజీ కౌన్సిలర్లు వెల్లడించారు. ఈ మేరకు ఈరోజు స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ కౌన్సిలర్ పిన్నింటి చంద్రమౌళి మాట్లాడుతూ గతంలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి కౌన్సిలర్లగా గెలుపొందామన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన, కోలగట్ల వీరభద్ర స్వామి అందిస్తున్న అభివృద్ధి పాలనను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి ఓటర్లలో చైతన్యాన్ని తీసుకువస్తున్నామన్నారు. తద్వారా కోలగట్ల గెలుపునకు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. నగరం అభివృద్ధి చెందడానికి కోలగట్లే కారణమన్న విషయాన్ని ఏ ఒక్కరూ కాదనలేరని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన లో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేయడమే కోలగట్ల నిత్య కృత్యంగా మార్చుకున్నారని అన్నారు. బొబ్బాది త్రినాధరావు మాట్లాడుతూ వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వెళ్లడానికి ఏ ఒక్కరూ సిద్ధంగా లేరని అన్నారు. కేవలం కల్పిత మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో నగరం అభివృద్ధి పథంలో పయనించిందన్నారు. ఇందుకు ఉదాహరణగా అయ్యన్నపేట రహదారినే చెప్పవచ్చని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు 11 వాటర్ ట్యాంకులను నిర్మించి తాగునీటి సౌకర్యాన్ని కల్పించారన్నారు. అందువల్ల ప్రజలే కోలగట్లకు రుణపడి ఉన్నారని పేర్కొన్నారు. జాడే తులసి రావు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా సమిష్టి కృషితో కోలగట్ల వీరభద్ర స్వామిని ఈ ఎన్నికలలో శాసనసభ్యుడిగా గెలిపిస్తామని అన్నారు. నగర రూపురేఖలను మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పార్కులను అభివృద్ధి చేసి మహిళా పార్కును ఏర్పాటు చేసి రహదారులను విస్తరించి కార్పొరేషన్ స్థాయికి తగ్గ హంగులు తీర్చిదిద్దారన్నారు. ఈ సమావేశంలో తాత్రాజు కృష్ణ, కరణం గంగాధర్, పిలక శ్రీనివాసరావు, కంది అప్పారావు, మధుసూదన్ రావు, కరణం రమణారావు, గంటా సూర్యారావు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అప్పలనాయుడు ను గెలిపించండి

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం 10, 11, 12వ వార్డులకి సంబంధించి గొల్లపల్లి లో శనివారం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్వీఎస్ కె కె రంగారావు (బేబినాయన) చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ఓటరులు నుండి విశేష స్పందన లభించింది. పార్లమెంటు సభ్యులు కలిశెట అప్పలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గం, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మరల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుతాయని అవకాశం కల్పించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో బేబినాయన తో పాటుగా గొల్లపల్లి 3వార్డుల ప్రస్తుత మరియు మాజీ కౌన్సిలర్,కౌన్సిలర్ ప్రతినిదులు కాకల.గోవిందమ్మ ,కాకల.వెంకటరావు, బొబ్బాది సరస్వతి, బొబ్బాది తవిటినాయుడు, పిరిడి ఈశ్వరరావు, జనసేన పార్టీ ఇన్చార్జ్ గిరడ అప్పలస్వామి, జనసేన పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బాబు.పాలూరు, బిజెపి కన్వీనర్ మరిశర్ల.రామారావు నాయుడు ,పట్టణ అధ్యక్షులు రాంబార్కి.శరత్ బాబు,మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల.శ్రీనివాసరావు ,పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి.శ్రీనివాసరావు ,విజయనగరం పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు సుంకరి.సాయిరమేష్ ,జనసేన పార్టీ నాయకులు లెంక.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కూటమిదే అధికారం...

విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

విశాలాంధ్ర-వేపాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 లో కూటమిదే అధికారమని విశాఖ పార్లమెంట్ అభ్యర్థి మతుకుమల్లి శ్రీ భరత్ అన్నారు. మండలంలోని బాణాది గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అధికారంలోకి రాబోతుందని రాష్ట్ర అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను ఎంతగానో ఆకర్షించాయని ఇలాంటి పథకాలతో పాటు రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చేసుకొని బాధ్యత ఉందని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనే భాగంగా రాష్ట్రంలో మహిళలకు జిల్లా పరిధిలో ఉచితంగా బస్సు ప్రయాణం చేసేందుకు వీలు కల్పించారని, అలాగే అమ్మకు వందనం పేరుతో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ రూ.15వేలు చొప్పున వారి ఖాతాల్లో జామ చేయడం జరుగుతుందన్నారు. అలాగే 18 ఏళ్ళు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 చొప్పున అందిస్తార న్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రం మన గ్రామాలు అభివృద్ధి చేసుకోవా లంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాజు,జనసేననియోజకవర్గ సమన్వయకర్త ఒబ్బిన సత్యనారాయణ,జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సుంకర అప్పారావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ,సీనియర్ నాయకులు గొర్లె నాగరాజు, జనపరెడ్డి ఈశ్వర రావు,నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాలో 18,631 పోస్టల్ బాలెట్లు

జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : పోస్టల్ బ్యాలెట్ కోసం ఇప్పటికే ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు (ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న వారు) తమ ఓటు హక్కును ఈ నెల 5 నుంచి 7 వ తేది మధ్య వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. దీనికోసం అన్ని నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఆ మూడు రోజుల్లో ఉదయం 9 గంటలు నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఓటు వేయవచ్చునని సూచించారు. జిల్లాలోని పని చేస్తూ, ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉండి, పోస్టల్ ఓటు కోసం ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకున్నవారు, తమ ఓటు హక్కును వినియోగించుకోడానికి, విజయనగరంలోని జెఎన్టీయు గురజాడ విశ్వ విద్యాలయంలో ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అకడమిక్ బ్లాక్-1 , గ్రౌండ్ ఫ్లోర్ లోని 1,2,3,4,5 గదుల్లో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రం విజయనగరం నియోజకవర్గం లో ఓటు కల్గిన ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవడానికి కూడా జెఎన్టియు లోని అకడమిక్ బ్లాక్ -2 లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. అత్యవసర (ఎసెన్షియల్) శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులు ఈ నెల 8 నుండి 10 వ తేదీ వరకు ఉదయం 9 గంటలు నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఓటు వేయవచ్చునని తెలిపారు. జిల్లాలో ఉంటూ ఇతర జిల్లాల్లో ఓటు కలిగిన వారి కోసం అకడమిక్ బ్లాక్-1, గ్రౌండ్ ఫ్లోర్ లోని 1,2,3,4,5 గదుల్లో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జెఎన్టియు లోని అకడమిక్ బ్లాక్ -2 లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు.

జిల్లాలో 18,631 పోస్టల్ బాలెట్లు: జిల్లాలో 18,631 మంది పోస్టల్ బాలెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. బొబ్బిలి నియోజక వర్గం లో 2105 మంది, చీపురుపల్లిలో 1405 మంది, గజపతినగరంలో 1665 మంది, నెల్లిమర్లలో 1525 మంది, విజయనగరంలో 3975 మంది, శృంగ వరపుకోట (అసెంబ్లీ)లో 1776, రాజాంలో 1741 మంది పోస్టల్ బాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పి.ఓ లు, ఎ పి ఓ లు, మైక్రో అబ్జర్వర్లు , పోలీసు, ఆర్.టి సి ఉద్యోగులు, ఎసెన్షియల్ సర్వీసు లో ఉన్నవారు, కూడా ఉన్నారు. ఇందులో హోం ఓటింగ్ కోసం ఆప్ట్ చేసుకున్న వారు 242 మంది ఉన్నారు.

సీఎం జగన్‌కి ప్రజలంతా మద్దతుగా నిలవాలి

చీపురుపల్లి మండల వైసీపీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి మండలం, రామలింగాపురం గ్రామంలో చెరువులో ఉపాధిహామీ పనులు చేస్తున్న ఉపాధి కూలీలు దగ్గరకు వెళ్లి వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. భాగంగా మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో, అన్నివర్గాల ప్రజలకు అండగా నిలిచిన సీఎం జగన్‌కి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని చీపురుపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జడ్పిటిసి ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు కోరారు. చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే బొత్స సత్యనారాయణ విజయనగరం పార్లమెంట్ సభ్యులుగా బెల్లాన చంద్రశేఖర్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయుచున్నారు కావున మీ రెండు ఓట్లును ఒకటి ఎమ్మెల్యేకు, మరొకటి ఎంపీకు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించమని ప్రతి ఒక్కరినీ కోరారు. ఈ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల జీవన విధానంలో మార్పు రావాలన్న, వారి ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెంది మహిళలు సమాజంలో గౌరవ ప్రదంగా జీవించాలన్న, బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని వారి జీవన విధానంలో మార్పు రావాలన్న ఈ రాష్ట్రంలో అవ్వా తాతలు, వికలాంగులు, వితంతువులకు మళ్ళీ వాలంటీర్ ల ద్వారా ఇంటి ఇంటికి పెన్షన్ లు తీసుకుని వచ్చి ఇవ్వాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చెయ్యాలని కోరారు, ఈ దేశం లో ఏ రాష్ట్రంలో లేని విదంగా అవ్వా తాతలకి, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ డబ్బులు ఇంటికి వాలంటీర్ వ్యవస్థ తీసుకుని వెళ్లి ఇస్తుంటే, వాళ్ళ మీద చంద్రబాబు నాయుడు, వాళ్ళ తొత్తులు ఎలక్షన్ కమిషన్ కి కంప్లెయింట్ పెట్టి వాలంటీర్ వ్యవస్థను ఇంటి ఇంటికి పెన్షన్ లు పంపిణీ ని అడ్డుకున్నారన్నారు. మళ్ళీ జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన వెంటనే జులై నెల నుంచి ఇంటి ఇంటికి వాలంటీర్ ల ద్వారా పెన్షన్‌లు ఎం ఇ స్తా మ ని తెలిపారు. ఈ రాష్ట్రంలో అవినీతి లేకుండా పార్టీల కు అతీతంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్మో హన్ రెడ్డిని ముఖ్యమంత్రి చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు బెల్లాన త్రినాథరావు, ఇప్పిలి రాము, బెల్లానరమణ, బెల్లాన లక్ష్మణ, గొర్లె రాఘవ స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నకు విశేష అలంకరణ

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాంలో ఉన్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలోని వెంకన్నకు శనివారం వివిద రకాల పూలతో విశేష అలంకరణ చేసారు. ఉదయం అలంకరణ సేవతోపాటు సాయంత్రం సామూహిక విష్ణు నామపారాయణ సేవ, దీపాలంకణ సేవలను నిర్వహించారు.

శ్రీరామనారాయణంలో..: ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీరామ నారాయణంలో శనివారం పూర్వాభద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి వారికి పంచామృత స్నపన నిర్వహించగా, నాగదేవతకు పాలాభిషేకం చేసారు. అలాగే అర్చకుల మంత్రోచ్చరణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఐదు పంచాయతీలకు చెందిన ముఖ్య నాయకులు టీడీపీలో చేరిక

కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

విశాలాంధ్ర -శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలంలోని బొడ్డవర లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి ఆధ్వర్యంలో పెదకండేపల్లి, కిల్తం పాలెం, ముసిడిపల్లి, బొడ్డవర, ధారపర్తి పంచాయతీలకు సంబంధించి వైసీపీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, ఎస్ కోట మండలం, సీతారాంపురం గ్రామ ఉప సర్పంచ్ గోవింద్, పలువురు వార్డు సభ్యులు, అలాగే ఎస్.కోట మేజరు పంచాయతీ 11వ వార్డ్ మెంబర్ మామిడి కృష్ణవేణి టీడీపీలో శనివారం చేరారు. వారికి విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులు ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప క్రిష్ణ, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, జనసేన ఉత్తరాంధ్ర నాయకులు వబ్బిన సత్యనారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్ఫూర్తి వాకర్స్ క్లబ్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గజపతినగరం: స్ఫూర్తి వాకర్స్ క్లబ్ సేవలు అభినంద నీయమని గజపతినగరం సబ్ రిజిస్టర్ ఏ చిన్నమ్మలు అన్నారు శనివారం గజపతినగరం జాతీయ రహదారి ప్రక్కనగల స్ఫూర్తి వాకర్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మజ్జిక చలివేంద్రాన్ని ఆమె సందర్శించారు నిరంతరం ప్రజా చైతన్య కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలిచిస్తు న్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ సీనియర్ జూనియర్ సహాయకులు సురేష్ కృష్ణ మరియు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొంతల కోటి శంకర్రావు ప్రధాన కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-చీపురుపల్లి: శుక్రవారం రాత్రి పోలీసుల తనిఖీలు చేస్తుండగా బాతువ గ్రామం నుంచి కర్లాం గ్రామానికి బాతు గ్రామానికి చెందిన పైడిరాజ్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై 106 మద్యం సీసాలను తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడినట్లు ఎస్సై కె కె కె నాయుడు తెలిపారు. అక్రమ మద్యం బాటిల్లను ద్విచక్ర వాహనమును సీజ్ చేసి అక్రమ మద్యం తరలిస్తున్న పైడిరాజును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

వైసీపీ నుంచి పలువురు టిడిపిలోకి చేరిక

విశాలాంధ్ర-జామి : మండలంలోని అట్టాడ, లొట్లపల్లి గ్రామాలకు చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు శనివారం టిడిపిలోకి చేరారు. లొట్లపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్, వైసీపీకి చెందిన సీనియర్ నాయకుడు సిడగ శ్రీను, చందక ఎర్నాయుడు, తోపాటు జన్నేల గంగు నాయుడు మరో 35 కుటుంబాలు టిడిపిలో చేరాయి. అలాగే అట్టాడ గ్రామంలో నాయకులు తమ కుటుంబాలతో పాటు టిడిపిలో చేరారు. వీరంతా గజపతినగరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పి. స్వామి నాయుడు, ప్రధాన కార్యదర్శి ధనియాల పైడిరాజు, నేతలు కొత్తవి సూర్యారావు, ఎన్నింటి అప్పలరాజు, ముకుంద శ్రీను, కడియాల గోపి పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి నాగం మాధవి పై అసత్య ప్రచారాలు

పిన్నింటి వాసు

విశాలాంధ్ర-డెంకాడ: ఓటమి భయంతో వైయస్సార్ పార్టీ నాయకులు ఉమ్మడి అభ్యర్థి అయిన లోకం నాగ మాధవి పై అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటు కేటాయించండి గెలిచాక ఈ లోకం నాగ మాధవి అమెరికా వెళ్ళిపోతారని లోకల్ గా ఉండరని అసత్య ప్రచారం చేయడం వైయస్సార్ పార్టీ నాయకుల మానుకోవడం మంచిది. ఎందుకంటే శ్రీ లోకం నాగ మాధవి పీకి పడేయడానికి గోడ కొట్టిన మేకు కాదు, నేలలో పాతిన మొక్క లాంటిది. ఆ మొక్క పెరిగి వృక్షం లాగా ఇక్కడే ఉంటుంది తప్ప ఏ రోజు మన ప్రాంతాన్ని వదిలి వెళ్ళిపోరు. ఓడిన గెలిచిన ప్రజలతోనే మంటారు. దయచేసి వైయస్సార్ పార్టీ నాయకులు ఈ విషయం తెలుసుకుంటే మంచిది.. రోజురోజుకీ ప్రజాదరణ తో దూసుకుపోతూ అఖండ మెజార్టీతో గెలవడం ఖాయం. గెలిచాక నెల్లిమర్ల నియోజక వర్గాన్ని కేంద్ర ప్రభుత్వం సహకారంతో పదింతలు అభివృద్ధి చేసి చూపిస్తాం. అని పిన్నింటి వాసు కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ అన్నారు.

మండలంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బక్కు నాయుడుపేట, రాయుడుపేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుల రుణమాఫీలతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉపాధి కూలీ రేట్లు పెంచి పేదలను ఆదుకోవడం జరుగుతుందని అలాగే నిరుపేదలకు గృహ నిర్మాణాలు చేపట్టి అందిస్తామన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామాల్లో ప్రజాధరణ లభించింది.ఈ కార్యక్రమంలో నాయకులు కంట్రెడ్డి సన్యాసి పాత్రుడు పూడి శ్రీనివాసరావు గోపి అప్పారావు సత్యారావు బోనీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.